:: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో :: (05.05.2021)

**01.** పల్లవి : ఆంజనేయ అనిలజ హనుమంత నీ ।
రంజకపు చేతలు సురలకెంచ వసమా ॥ ॥ ఆంజనేయ ॥

**02.** చరణం : తేరిమీద నీరూపు దెచ్చిపెట్టి యర్జునుడు ।
కౌరవుల గెలిచె సంగర భూమిని ।
సారెకు భీముడు పురుషామృగము దెచ్చుచోట ।
నీ రోమములు గావా నిఖిల కారణము ॥ ॥ ఆంజనేయ ॥

**03.** చరణం : నీ మూలమున గాదె నెలవై సుగ్రీవుడు ।
రాముని గొలిచి కపిరాజాయను ।
రాముడు నీ వంకనే పో రమణి సీతాదేవి ।
ప్రేమముతో మగుడను బెండ్లాడెను ॥ ॥ ఆంజనేయ ॥

**04.** చరణం : బలుదైత్యులను దుంచ బంటుతనము మించ ।
కలకాలమును నెంచ గలిగితిగా ।
అల శ్రీ వేంకటపతి యండనే మంగాంబుధి ।
నిలయపు హనుమంత నెగడితిగా ॥ ॥ ఆంజనేయ ॥

\- - -